జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
# కావలెను
ప్రజాజ్యోతి తెలుగు దినపత్రికకు ఈ దిగువ పేర్కొన్న సర్కిల్స్ పరిధిలో విలేకరులుగా పనిచేసేందుకు ఉత్సాహవంతులు కావలెను. చక్కటి రాత, తెలుగుభాషపై పట్టు ఉండి ఆసక్తి గల వారి నుంచి దరఖాస్తులు కోరబడుతున్నవి.

**కావలసిన ప్రాంతాలు :**

**కరీంనగర్ జిల్లా :** తిమ్మాపూర్, గన్నేరువరం, వీణవంక, హుజురాబాద్ రూరల్

**రాజన్న సిరిసిల్ల జిల్లా :** వేములవాడ టౌన్, రుద్రంగి, చందుర్తి, ఇల్లంతకుంట

**పెద్దపల్లి జిల్లా :** జూలపల్లి, ఎలిగేడు, 8 ఇన్‌క్లైన్ కాలని, పెద్దపల్లి టౌన్, పెద్దపల్లి రూరల్, మంథని రూరల్

**జగిత్యాల జిల్లా :** గొల్లపల్లి, రాయికల్, మేడిపెల్లి, కథలాపూర్, ఇబ్రహీంపట్నం, ధర్మపురి, పెగడపల్లి, బుగ్గారం, సారంగాపూర్, వెల్గటూర్.

ప్రజాజ్యోతి
ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యాలయం
సాయికృష్ణ థియేటర్ ఎదురుగా
భగత్‌నగర్, కరీంనగర్.
పూర్తి వివరాలకై సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
సెల్ : 83339 98076

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
ఆదివారం 9-11-2025


## ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే
# వరి ధాన్యం విక్రయించాలి

- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
- బాలానగర్ పీఏసీఎస్ కొనుగోలు కేంద్రం పరిశీలన



వేములవాడ, నవంబర్ - 08, (ప్రజాజ్యోతి): రైతులు తాము కష్టపడి పండించిన పంట ఉత్పత్తులను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. వేములవాడ మున్సిపాలిటీ పరిధిలోని బాలానగర్ లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఇంచార్జికలెక్టర్‌శనివారం ఆకస్మికంగా పరిశీలించారు.ముందుగా రైతులు కొనుగోలు కేంద్రంలో పోసుకున్న ధ్యానం కుప్పలను పరిశీలించి, ధాన్యం ఎప్పుడు తీసుకువచ్చారు, స్థానికంగా కల్పించిన వసతులపై రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా లో ఐకేపీ, పీఏసీఎస్, మెప్మా, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో మొత్తం 238 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని, ఇప్పటి వరకు 48,325 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని వెల్లడించారు. ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాలుకు రూ. 2389, సాధారణ రకానికి రూ. 2369 గా నిర్ణయించిందని తెలిపారు. రైతులు తమ సమీపంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి, మద్దతు ధర పొందాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని వసతులు కల్పించాలని నిర్వాహకులను ఆదేశించారు.

3 లో..



# మైసమ్మ ఆలయాలను కూల్చివేస్తారా

- కూల్చివేసిన మైసమ్మ ఆలయాలను మళ్ళీ కట్టించాలి
- పెద్దపల్లి అధికారుల పై కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆగ్రహం

4 లో..



## ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది...
# నిర్లక్ష్యపు వైఖరి

గంగాధర నవంబర్ 08(ప్రజా జ్యోతి): గంగాధర మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య సిబ్బంది నిర్లక్ష్యపు వైఖరి పై ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఆరోగ్య సిబ్బంది ఆసుపత్రి కి వచ్చే రోగులకు సరైన సేవలు అందించకుండా, ఫోన్లు మాట్లాడుతూ, సిబ్బందికి తెలిసిన వారు వస్తే వారితో మాట్లాడుతూ కాలక్షేపం చేస్తున్నారని పలువురు వాపోతున్నారు.

7 లో..



# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**కోనరావుపేట: నవంబర్.08(ప్రజా జ్యోతి):**
కోనరావుపేట మండలంలోని కొలనూర్ గ్రామానికి చెందిన పునిగోటి మనోహర్ రావు గతంలో విద్యుత్ షాక్ తో మృతి చెందగ మృతుని భార్య పునిగోటి సుష్మ కు ఆర్థిక సహాయంగా సెస్ ద్వారా మంజూరైన 5,లక్షల రూపాయల చెక్కును సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి అందజేశారు ఈ కార్యక్రమంలో సెస్ ప్రతినిధులు రఘురాములుగౌడ్ మామిళ్ల అంజయ్య. పెద్ది వెంకటేశం. జలగం అరవిందరావు. సకినేని మధుసూదన్ రావు. ఐలేని సంపత్ రావు. దేవయ్య. తిరుపతి. ముత్తయ్య. శ్రీనివాస్. సంజీవ్. సెస్ ఏఈ దివ్య. లైన్ ఇన్స్పెక్టర్ వైకుంఠం లైన్మెన్ శ్రీనివాస్ గారు. శ్రావణ్ కుమార్.తదితరులు పాల్గొన్నారు.

# రామకృష్ణ సేవాసమితిలో ఉచిత ధ్యాన శిక్షణ

**చొప్పదండి, నవంబర్ 8 (ప్రజా జ్యోతి):**
చొప్పదండి రామకృష్ణ సేవాసమితిలో ప్రతీ ఆదివారం రామచంద్ర మిషన్ వారి హార్ట్ఫుల్ నెస్ ఆధ్వర్యంలో ఉచిత ధ్యాన తరగతులు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ధ్యానం, స్వాధ్యాయం, సజ్జనసాంగత్యం, ఉదయం 9:00 నుండి 10:00 గంటల వరకు ఉచిత శిక్షణ ఉంటుందని పేర్కొన్నారు. ధ్యానం,స్వాధ్యాయం, సజ్జనసాంగత్యం అనేవి ఆధ్యాత్మిక పురోగతికి తోడ్పడే మూడు ముఖ్యమైన మార్గాలు. ధ్యానం అంటే మనస్సును ఒక విషయంపై కేంద్రీకరించడం, స్వాధ్యాయం అంటే పవిత్ర గ్రంథాలను అధ్యయనం చేయడం, సజ్జనసాంగత్యం అంటే మంచి వారితో సాంగత్యం చేయడం. ఈ మూడు పద్ధతులు ఏకాగ్రత, జ్ఞానం, ఉన్నతమైన ఆలోచనలను పెంపొందించుకోవడానికి సహాయపడతాయి. ధ్యానం: మనస్సును ఒక ఏకాగ్రతతో ఉన్నతమైన స్థితికి తీసుకెళ్లడం.ఇది ఆలోచనలను నిశ్శబ్దం చేయడానికి అంతర్గత శాంతిని కనుగొనడానికి సహాయపడుతుంది.స్వాధ్యాయం: పవిత్ర గ్రంథాలు లేదా సద్గురువులు చెప్పిన సూత్రాలను చదవడం, అధ్యయనం చేయడం. ఇది ఆధ్యాత్మిక జ్ఞానాన్నిపెంచుకోవడానికిసత్యాలనుఅర్థంచేసుకోవడానికిసహాయపడుతుం ది.సజ్జనసాంగత్యం: మంచి గుణములు, ఉన్నతమైన ఆశయాలు కలిగిన వ్యక్తులతో స్నేహం చేయడం.ఇది సానుకూల ప్రభావాన్ని కలిగిస్తుంది, ఆధ్యాత్మిక సాధనలో ప్రోత్సాహాన్ని అందిస్తుంది. కాగా హార్ట్ ఫుల్ ధ్యాన సంస్థలో మూడు ధ్యాన తరగతులు ఎవరు పూర్తి చేస్తారో వారిని సభ్యులుగా గుర్తించి గుర్తింపు కార్డు ఇస్తారని తెలిపారు. వీరికి హైదరాబాదులోని కనహా శాంతి వనం (ప్రపంచంలో అత్యధిక పెద్ద ధ్యాన కేంద్రం)లో ఉచిత ప్రవేశం ఉంటుందని వివరించారు.

# క్రికెట్, యోగ, ఎయిర్ రైఫిల్ షూటింగ్ లలో సెయింట్ జార్జ్ విద్యార్థినుల ప్రతిభ

**కరీంనగర్ టౌన్, నవంబర్ 8 (ప్రజాజ్యోతి):**
నగరంలోని సెయింట్ జార్జ్ పాఠశాల విద్యార్థినిలు క్రికెట్, యోగ, ఎయిర్ రైఫిల్ షూటింగ్ లలో ప్రతిభ కనబరిచారు.శుక్రవారం జరిగిన ఎస్.జి.ఎఫ్ యోగాలో మోనాలిక(5వ తరగతి) అండర్-14 విభాగంలో జోనల్ స్థాయిలో పాల్గొని జిల్లా స్థాయికి ఎంపికయ్యింది.క్రికెట్ లో శ్రీవల్లి అండర్-19 విభాగంలో జోనల్ స్థాయిలో పాల్గొని జిల్లా స్థాయి, విస్మయి గురువారం జరిగిన ఎయిర్ రైఫిల్ షూటింగ్ జోనల్ స్థాయిలో పాల్గొని జిల్లా స్థాయికి ఎంపికయ్యారని చైర్మన్ ఫాతిమా రెడ్డి తెలిపారు .ఈ సందర్భంగా చైర్మన్ డా.పి.ఫాతిమా రెడ్డి విద్యార్థినిలను అభినందిస్తూ తదుపరి పోటీలలో కూడా అద్భుతమైన ప్రదర్శన కనబరిచి పాఠశాలకు జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.




# జాతీయ స్థాయి కళాఉత్సవ్ పోటీలకు ఎంపికైన పారమిత విద్యార్థులు

**కరీంనగర్ టౌన్ నవంబర్ 8(ప్రజాజ్యోతి):**
ఈ నెల 6,7 వ తేదీలలో రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని టి.జి.ఐ.ఆర్.డి. (తెలంగాణ గ్రామీణాభివృద్ధి సంస్థ) , రాజేంద్రనగర్ లో జరిగిన రాష్ట్రస్థాయి కళా ఉత్సవ్ పోటీలలో స్థానిక నగరం లోని పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాల 9 వ తరగతి కి చెందిన యస్. ప్రమధ ,యస్. సాన్విక , కె. వికాస్, కె. వైష్ణవి లు రాష్ట్రస్థాయి గాత్ర సంగీతం బృంద విభాగం లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మొదటి బహుమతి పొంది, జాతీయస్థాయి కి ఎంపికయ్యారని పాఠశాల డైరెక్టర్ కె.హన్మంత రావు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన సమగ్ర శిక్ష జాయింట్ డైరెక్టర్ రాజీవ్ , ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ శ్రీనాథ్ చేతులమీదుగా విద్యార్థులు మెమెంటో, సర్టిఫికేట్ మరియు ఐదువేలరూపాయల నగదు బహుమతిని అందుకున్నారు. జాతీయస్థాయి కి ఎంపికైన విద్యార్థులను మరియు సంగీత ఉపాధ్యాయులను పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాద రావు, డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రష్మిత, రాకేష్, వి.యు.యం. ప్రసాద్, వినోద్ రావు, ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ హన్మంతరావు,ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ, సమన్వయకర్తలు రబీంద్రపాత్రో, నాగరాజు, భవానీ, రాము, నిఖిత మరియు సంగీత ఉపాధ్యాయులు జితుమణిశర్మ, కిరణ్ లు పాల్గొన్నారు.



# సిటీ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**-కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న నాయకులు కార్యకర్తలు**

**కరీంనగర్ టౌన్ నవంబర్ 8 (ప్రజాజ్యోతి):**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు సిటీ కాంగ్రెస్ ఆధ్వర్యంలోఇందిరాచౌక్‌వద్దఘనంగా నిర్వహించారు.నాయకులు కార్యకర్తలు కేక్ కట్ చేసి లాంగ్ లీవ్ రేవంతన్న అంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కొరివి అరుణ్ కుమార్ మాట్లాడుతూ సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగిందని సుడా చైర్మన్ జూబ్లీ హిల్స్ ఎన్నికల నేపధ్యంలో కరీంనగర్ లో అటెండ్ కాలేకపోయారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలు సుఖ సంతోషాలతో జీవిస్తున్నారని ఇప్పటికీ అమలవుతున్న సంక్షేమ పథకాలతో పాటు రాబోయే రోజుల్లో మరిన్ని పథకాలను అమలు పరచేందుకు కృషి చేస్తున్నారని అన్నారు.ప్రజల ఆశీర్వాదంతో వారు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ప్రజా జీవితంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గుండటి శ్రీనివాస్ రెడ్డి, మామిడి సత్యనారాయణ రెడ్డి,కొరివి అరుణ్ కుమార్,కుర్ర పోచయ్య,బొబ్బిలివిక్టర్,జీడీ రమేష్,మీరజ్,ఖలీల్,భారీ బషీర్,కొట్టె ప్రభాకర్, యనమల మంజుల, మహాలక్ష్మి,ఊరడి లత,పద్మ,శిల్ప తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సంక్షేమంకు సీఎం రేవంత్ రెడ్డి అహర్నిశలు కృషి

**-కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ -ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు**

**వేములవాడ, నవంబర్ 08, (ప్రజాజ్యోతి):**
వేములవాడ పట్టణంలో శనివారం సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పేదలకు పండ్లు, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్న రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని అన్నారు . రేవంత్ రెడ్డి నాయకత్వం యువతకు ప్రేరణగా నిలుస్తోంది అన్నారు. ముఖ్యమంత్రిపై శ్రీరాజరాజేశ్వరస్వామి వారిఆశీస్సులు ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కూరగాయల కొమురయ్య, పులి రాంబాబు, చిలుక రమేష్, కోయిలకరి మస్తాన్, వంగల శ్రీనివాస్, అన్నారపు శ్రీనివాస్, ఫిర మొహమ్మద్, తదితరులు పాల్గొన్నారు.




# సీఎం సోదరుడి కుమార్తె వివాహ వేడుకల్లో విప్ ఆది శ్రీనివాస్

**వేములవాడ, నవంబర్ 08, (ప్రజాజ్యోతి):**
హైదరాబాద్ హైటెక్స్ లో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సోదరుడు ఎనుముల తిరుపతి రెడ్డి కుమార్తె రచన రెడ్డి అన్నుమన్ రెడ్డి వివాహ వేడుకలకు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరయ్యారు.ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి, వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.



# జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**కరీంనగర్ టౌన్, నవంబర్ 8 (ప్రజాజ్యోతి:** ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులుజన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. నగరంలో ని జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి హాజరై డిసిసి బీసీ సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్, జిల్లా కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షులు బానోతు శ్రావణ్ నాయక్ తో పాటు పార్టీ శ్రేణుల సమక్షంలో కేకు కట్ చేసి సంబరాలు నిర్వహించారు.అనంతరం నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇందిరా చౌక్ వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి గుండాటి శ్రీనివాస్ రెడ్డి హాజరై డిసిసి ఎస్.సి.సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్ తో పాటు పలువురు నేతలతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలోఇందిరా చౌక్ వద్ద ఏర్పాటుచేసిన భారీ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు చర్ల పద్మ, నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వెన్నెం రజిత రెడ్డి తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ విభాగాలకు చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వెన్నం రజిత రెడ్డి ఆధ్వర్యంలో మార్కెట్ రోడ్డు వెంకటేశ్వర స్వామి ఆలయంలో రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నాయకులు శ్రావణ్ నాయక్, కొరివి అరుణ్ కుమార్, ముస్తాక్ అహ్మద్, బొబ్బిలి విక్టర్, కుర్ర పోచయ్య, వంగల విద్యాసాగర్, మడుపు మోహన్, సలీముద్దీన్, చింతల కిషన్, కుంభాల రాజ్ కుమార్, యనమల మంజుల, పర్వత మల్లేశం, అంజయ్య, ఈశ్వరి, నూనె గోపాల్ రెడ్డి, సుధాకర్ నాయక్, మాదాసు శ్రీనివాస్, అంజయ్య, మూల జైపాల్, సత్తినేని శ్రీకాంత్, స్వప్న శ్రీ, మాలోతు మహాలక్ష్మి, హైమద్,సోషల్ మీడియా డిస్టిక్ కోఆర్డినేటర్ ఆమీర్ సిరిపురం నాగప్రసాద్, చింతల కిషన్ , ఎలగందుల మునీందర్ ,భూసా ప్రశాంత్ అంజాద్ ముహమ్మద్ అతిబ్ సాదిక్ వాజిద్ ఎకరం సికందర్, సోహెల్, రమేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులపై ప్రభుత్వ పట్టింపు కరవు

### -వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల ఇబ్బందులు- బీజేపీ మండల అధ్యక్షుడు బుర్ర శేఖర్ గౌడ్



**వేములవాడ, నవంబర్ 08, (ప్రజా జ్యోతి):** వేములవాడ అర్బన్ మండలం అనుపురం గ్రామంలోని వడ్ల కొనుగోలు కేంద్రాన్ని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర శేఖర్ గౌడ్ నాయకులు, కార్యకర్తలతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా బుర్ర శేఖర్ గౌడ్మాట్లాడుతూ ప్రభుత్వం దాదాపు నెల రోజులుగా వడ్ల ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో ఎంతో ఇబ్బంది పడుతున్నటువంటి రైతులను పట్టించుకోకుండా జూబ్లీహిల్స్ ఎన్నికలపై దృష్టిపెట్టి నిర్లక్ష్యం వహిస్తుందని మండి పడ్డారు. నష్టపోయిన రైతులకు వెంటనే నష్ట పరిహారం చెల్లించిఆదుకువాలన్నారు. వరి ధాన్యాన్ని యుద్ధ ప్రాతిపదిక నా కొనుగోలు చేయాలని, ఎలాంటి ఆంక్షలు లేకుండా డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రైతులను ఏకం చేసి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రం మహేష్ ,రాష్ట్ర నాయకులు లింగంపల్లి శంకర్, జింక అనిల్ ,కిసాన్ మోర్చా అధ్యక్షుడు గోనె భాస్కర్, మండల ప్రధాన కార్యదర్శులు చంద్రగిరి ప్రశాంత్ ,గుండెకార్ల లక్ష్మణ్,ఓబీసీ మోర్చా అధ్యక్షుడు సంతోష్ యాదవ్ ,యువ మోర్చా అధ్యక్షుడు నాంపల్లి అరవింద్, ఉపాధ్యక్షులు ఎరుగోక్కుల రమేష్, తిప్పవేణి రాజు, కార్యదర్శి సంజీవరెడ్డి, అధికార ప్రతినిధి విశ్వనాథం శ్రీధర్, నాయకులు చల్ల నర్సయ్య, చింతకుంట నరసయ్య,ఎర్రం రమేష్, ఎర్రం లక్ష్మినర్సు, పేరంగాని మల్లేశం, మర్రిపెద్ది వికాస్ కంసాని రాము , బొల్లు తిరుపతి, దామోదర్ రెడ్డి, ఊరడి రవి , బొల్లుచిన్న తిరుపతి యాదవ్, పడిగేలా మధు, రైతులు కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే వరి ధాన్యం విక్రయించాలి

### - ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

### -బాలానగర్ పీఏసీఎస్ కొనుగోలు కేంద్రం పరిశీలన



**వేములవాడ, నవంబర్ – 08, (ప్రజాజ్యోతి):** రైతులు తాము కష్టపడి పండించిన పంట ఉత్పత్తులను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. వేములవాడ మున్సిపాలిటీ పరిధిలోని బాలానగర్ లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఇంచార్జికలెక్టర్శనివారం ఆకస్మికంగా పరిశీలించారు.ముందుగా రైతులు కొనుగోలు కేంద్రంలో పోసుకున్న ధ్యానం కుప్పలను పరిశీలించి, ధాన్యం ఎప్పుడు తీసుకువచ్చారు, స్థానికంగా కల్పించిన వసతులపై రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా లో ఐకేపీ, పీఏసీఎస్, మెప్మా, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో మొత్తం 238 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని, ఇప్పటి వరకు 48,325 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని వెల్లడించారు. ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాలుకు రూ. 2389, సాధారణ రకానికి రూ. 2369 గా నిర్ణయించిందని తెలిపారు. రైతులు తమ సమీపంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి, మద్దతు ధర పొందాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని వసతులు కల్పించాలని నిర్వాహకులను ఆదేశించారు. సరైన తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేసి, కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి రామక్రిష్ణ, అధికారులు, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు పాల్గొన్నారు.

# నాగారంలో నూతన గోదాం ప్రారంభం

### –పాడి రైతులకు మేలు చేకూర్చే సదుపాయం - కరీంనగర్ డైరీ ఆధ్వర్యంలో నిర్మాణం



**కోనరావుపేట: నవంబర్.08(ప్రజాజ్యోతి):** కొనరావుపేట మండలం నాగారం గ్రామంలో కరీంనగర్ డైరీ ఆధ్వర్యంలో నిర్మించిన నూతన గోదాం ను ఈరోజు ప్రారంభించారు ఈ కార్యక్రమానికి నాగారం డైరీ చైర్మన్, డైరెక్టర్లు, పాడి రైతులు, పాల ఉత్పత్తిదారులు, ప్రజా ప్రతినిధులు, మాజీ డైరెక్టర్లు, మాజీ చైర్మన్లు తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా నాగారం డైరీ చైర్మన్ మాట్లాడుతూ రైతుల సంక్షేమం, పాడి పరిశ్రమ అభివృద్ధి కోసం ఆధునిక సదుపాయాలతో ఈ గోదాం నిర్మించామని దీని ద్వారా పాలు, ఫీడ్ మరియు మేత నిల్వ వ్యవస్థలు మెరుగుపడతాయని. పాడి రైతులకు సమయానికి ఫీడ్ సరఫరా చేయడంతో పాటు పాలు నిల్వ సదుపాయాలు అందుబాటులోకి తెస్తామని తెలిపారు.అలాగే కరీంనగర్ డైరీ వ్యవస్థ గ్రామస్థాయిలో బలపడితేనే ఆదాయమని కరీంనగర్ డైరీ గ్రామ స్థాయిలో అభివృద్ధికి దోహదపడుతోందని, పాడి రైతులకు ఆర్థిక బలాన్నిస్తుందని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ డైరీ మేనేజర్ రవి సూపర్వైజర్ శ్రీనివాస్ రెడ్డి డైరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కరాటేలో ఎంఏ మన్నాన్ కు కృషికి గుర్తింపు

### - మన్నాన్ కు హీరో సుమన్ ఘన సన్మానం

**వేములవాడ, నవంబర్ 08:**



కరీంనగర్ పట్టణంలోని అంబెద్కర్ స్టేడియంలో నేషనల్ లెవెల్ కరాటే పోటీలు నిర్వహిస్తుండగా, దీనికి ముఖ్యఅతిథిగా సినీస్టార్ సుమన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వేములవాడకు చెందిన సీనియర్ పాత్రికేయులు,కరాటే మాస్టర్ ఎంఏ మన్నాన్ కు గౌరవం దక్కింది. ఎంతోమంది విద్యార్థులకు కరాటే నేర్పి, వారిని జాతీయస్థాయిలో రాణించేలా మన్నన్ కృషిని గుర్తిస్తూ హీరో సుమన్ చేతుల మీదుగా ఘనంగాసత్కారంచేశారు.అనంతరంహీరోసుమన్మాట్లాడుతూమన్నాన్జి విద్యార్థులను కరాటేలో ప్రోత్సహిస్తూ రాష్ట్రస్థాయి, జాతీయస్థాయిలో, ఇంటర్నేషనల్ ప్రతిభ కనబరిచేలా చేస్తున్న కృషిఅభినందనీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్లు శ్రీనివాస్, ప్రవీణ్,వసంత్ కుమార్, సంపత్ కుమార్, మొండయ్య, రాజిరెడ్డి, సురభి వేణుగోపాల్, నాయుడు, పాపయ్య, నరేందర్, ప్రసన్న, లింగంపల్లి లింగయ్య, శ్రీనివాస్, ప్రసన్న, తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ బజార్ ను సందర్శించిన ఆర్జీ1 జియం



**గోదావరిఖని , నవంబర్ 8(ప్రజా జ్యోతి):** సింగరేణి ఆర్జీవన్ జిఎం లలిత్ కుమార్ ఆకస్మికంగా సింగరేణి సూపర్ బజార్ ను సందర్శించారు. శనివారం సందర్శించిన జీఎం సూపర్ బజార్ లో స్టాక్,గోడౌన్,వస్తువుల విక్రయాలు,కౌంటర్ లో కొనుగోలు జరుగుచున్న విషయాలను అడిగి తెలుసుకున్నారు.ప్రతి రోజు అమ్మకాలు లాభాలపై ఆరా తీశారు.జియం వెంట ఎఐటియుసి డిప్యూటీ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య,బ్రాంచ్ సెక్రటరి అరెల్లి పోషం,పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి,సూపర్ బజార్ డియం తిరుపతి,డివై పియం వేణు,సీనియర్ పివో శ్రావణ్ ఉన్నారు.

# రామగుండంలో అధికార ఉన్మాదం ఎమ్మెల్యే బహిరంగ క్షమాపణ చెప్పాలి

**-అడిషనల్ కలెక్టర్ ను సస్పెండ్ చేయాలి -కూల్చివేతలపైజి**

**-న్యాయ పోరాటం చేస్తాం -బిజెపి రామగుండం ఇంచార్జ్ కందుల**



**గోదావరిఖని , నవంబర్ 8(ప్రజా జ్యోతి) :** రామగుండంలో ఎమ్మెల్యే అధికార ఉన్మాదాన్ని ప్రయోగిస్తున్నారని బిజెపి రామగుండం నియోజకవర్గ ఇన్చార్జి మండల సంధ్యారాణి ఆ పార్టీ నాయకులు కొండపర్తి సంజీవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.శనివారం గోదావరిఖని ప్రెస్ క్లబ్‌లో జరిగిన విలేకరుల వారు మాట్లాడారు.రామగుండం ఎమ్మెల్యే కనుసన్నల్లోనే 46కు పైగా దేవాలయలను కార్పొరేషన్ సిబ్బంది కూల్చివేశారని ఆరోపించారు.హిందూదేవాలయాలనుతమ పార్టీ ప్రయోజనాలకు వాడుకుంటూ గుడి నిర్మాణాలను ఏటీఎంలా మార్చుకున్నారని ఆక్షేపించారు. గుడి పేరుతో దోపిడీ జరుగుతోందని చెప్పకనే చెప్పారని ఎద్దేవా చేశారు.ఎన్నికల అఫిడవిట్‌లో రూ.కోటి పైగా అప్పు,4కోట్ల ఆస్తులు ఉన్నాయని ఎమ్మెల్యే స్వయంగా పేర్కొన్నప్పటికీ,ఇప్పుడు పవర్ హౌస్ వద్ద నిర్మించనున్న దేవాలయానికిరూ.25కోట్లఎలావచ్చాయనిప్రశ్నించారు.హిందువుల మనోభావాలను దెబ్బ తీసేలా వ్యవహరించిన ఎమ్మెల్యే బహిరంగ క్షమాపణ చెప్పాలని, బాధ్యులైన అడిషనల్ కలెక్టర్‌ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.గుడుల కూల్చివేత ఘటనల్లో కార్పొరేషన్ అధికారులు ప్రత్యక్షంగా ఉన్నారని,ఈ విషయంపై కేంద్ర హోం శాఖ మంత్రి బండి సంజయ్ దృష్టికి తీసుకువెళ్తామని, హైకోర్టుకు వెళ్లి న్యాయపోరాటం చేస్తామని వారు హెచ్చరించారు.ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ బినామీలు గుడుల కూల్చివేతలు అధికారుల వల్లే ఈ ఘటనలు జరిగాయని చెప్పడం అసత్యమన్నారు.అధికారులు ఎమ్మెల్యే ఆజ్ఞతోనే ఈ చర్యలకు పాల్పడ్డారనితెలిపారు.ఆయనకనుసైగల్లోనేపోలీసులు,కార్పొరేషన్ అధికారులు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.గుడుల కూల్చివేత ఘటనను ఇంతటితో విడిచిపెట్టేది లేదని స్పష్టం చేశారు.అధికారిక కార్యక్రమాల్లోఎమ్మెల్యేసతీమణిపాల్గొనడమేంటనిప్రశ్నించారు.విలేకరుల సమావేశంలో ఈ నాయకులు మేరుగు హనుమంత్ గౌడ్,కోమల్లమహేష్,జక్కులనరహరి,గుండబోయినభూమయ్య, అపర్ణ,సుభాష్,రాజయ్య,శ్యాంప్రసాద్ హరీష్,కోడూరు రమేష్ పాల్గొన్నారు.

# ప్రజాసమస్యలపై పట్టింపులేని పెద్దపల్లి ఎమ్మెల్యే

**-రైల్వేఓవర్ బ్రిడ్జి నిర్మాణం పనుల్లో జాప్యం-కేంద్రప్రభుత్వం రూ.130 కోట్లిచ్చిన పూర్తిచేయరా**

**-సర్వీసురోడ్డు వేయాలని బిజెపి శ్రేణుల భారీ ధర్నా**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి), నవంబర్08:** రైల్వేఓవర్ బ్రిడ్జీ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం రూ.130కోట్లు మంజూరు చేసినా స్థానిక ఎమ్మెల్యే అసమర్థత వల్ల పనులు పూర్తికావడం లేదని భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి మున్సిపల్, మండల అధ్యక్షులు పెంజర్ల రాకేష్, వేల్పుల రమేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పనుల్లో జాప్యాన్ని నిరసిస్తూ శనివారం కూనారం రోడ్డులోని ఆర్వోబి వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఇరువురు మాట్లాడుతూ, పెద్దపల్లి నుండి కాల్వశ్రీరాంపూర్ మీదుగా వరంగల్ వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం తొమ్మిదేళ్ళ క్రితం కేంద్రప్రభుత్వం రైల్వేఓవర్ బ్రిడ్జీ నిర్మాణానికి అంగీకరించి నిధులు మజూరు చేసిందని తెలిపారు. ముందుగా రూ.70కోట్లు ఆతర్వాత రూ.90కోట్లు ఇచ్చిందని గుర్తుచేశారు. ఆ సమయంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే నిర్లక్ష్యం కారణంగా పనులు ఆలస్యంగా ప్రారంభమయ్యాయని, అనంతరం వచ్చిన కాంగ్రెస్ ఎమ్మెల్యే విజయరమణారావు పనితీరు కూడా అలాగే ఉందని ఆరోపించారు. ఎమ్మెల్యే అసమర్థత కారణంగా పనులు నెమ్మదిగా సాగుతున్నాయన్న వారు, సర్వీస్ రోడ్లపై శ్రద్ధ కనబరచకపోవడం వల్ల గుంతలు ఏర్పడి దుమ్ముధూళితో వాహనదారులు,ప్రజలుఇబ్బందులుపడుతున్నారని మండిపడ్డారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి అభివృద్ధి పనులపై చిత్తశుద్ధి లేనికారణంగా ఎక్కడిపనులు అక్కడే నిలిచిపోయాయని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే కల్పించుకొని సర్వీసురోడ్డు పనులను పూర్తి చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో బిజెపి సీనియర్ నాయకులు శిలారపు పర్వతాలు, తంగేడ రాజేశ్వరరావు, పోల్సాని సంపత్ రావు, కాల్వశ్రీరాంపూర్ మండల అధ్యక్షులు చిలివేరి సంపత్, కావేటి రాజగోపాల్, మేకల శ్రీనివాస్, ఒల్లె తిరుపతి, రాజాం మహంతకృష్ణ, ఎర్రోళ్ల శ్రీకాంత్, ఆడెపు రమేష్, శ్రీనివాస్ రెడ్డి, పట్టణ, మండల ప్రధానకార్యదర్శిలు గుడ్ల సతీష్, బోలవేన సురేందర్, దాసరి కృష్ణ, ఉపాధ్యక్షులు శివయ్యగౌడ్, సబ్బు మల్లయ్య, కార్యదర్శులు పోగుల రాజు, మహేష్, కోశాధికారి గాదసి సతీష్, ముంజ రాజేంద్రప్రసాద్, కందుల సదయ్య, వీరేష్ గౌడ్, శ్రీనివాస్ పడాల, శ్రీను, బర్రె సదానందం, సదయ్య, బండ శ్రీనివాస్, మధుకరణ్, అంజి, మహేష్, వెంకటేష్, హరీష్, రవి, ఉదయ్, చంటి, మహేష్, రాజేందర్, సురేష్, సంతోష్ అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉపఎన్నికల ప్రచారంలో పాల్గొన్న జమ్మికుంట కాంగ్రెస్ నాయకులు



**జమ్మికుంట,నవంబర్08 ( ప్రజాజ్యోతి ):** హైదరాబాద్ లో జూబ్లీహిల్స్ ఉపఎన్నికలలో భాగంగా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి జమ్మికుంట కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేశిని కోటి ఆధ్వర్యంలో హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ తో కలిసి కాంగ్రెస్ గెలుపు కోసం ప్రచారం నిర్వహించారు.. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు ఖాయమని ఓటర్లు కాంగ్రెస్ పార్టీ కి మద్దతు తెలుపుతున్నట్లు దేశిని కోటి అన్నారు.. ఈ కార్యక్రమంలో దొంత రమేష్, జిల్లెల్ల తిరుపతిరెడ్డి, బొంగోని వీరన్న, మర్రి రామ్ రెడ్డి, పంజాల అజయ్, కమలాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటమ్ ఝాన్సీ రవీందర్ పాల్గొన్నారు.

# ఘనంగా సీఎం, ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



**ఎలిగేడు నవంబర్ 08( ప్రజా జ్యోతి):** ఎలిగేడు మండలం ధూళికట్ట గ్రామంలో శనివారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ. తెలంగాణ అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి మరింత ముందుకు సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కావేరి భూమేష్, మాజీ సర్పంచ్ బాలుసాని పరుషరాములు గౌడ్ ,సుధాకర్ రావు, శ్రీనివాసరావు ,పాత మారుతి,రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పార్టీ కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.

# ధర్మారంలో ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

**ధర్మారం,నవంబర్ 8 ( ప్రజా జ్యోతి న్యూస్):** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి



ఎనుముల రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు రక్తదానం చేశారు. అనంతరం అన్నదాన ప్రసాదము చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి, ఏఎంసీ చైర్మన్ రుప్ల నాయక్, మండల యూత్ అధ్యక్షులు సోగాల తిరుపతి,ఏఎంసి డైరెక్టర్లు, వివిధ గ్రామ శాఖల పార్టీ అధ్యక్షులు,అనుబంధ సంఘాల నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**ఇల్లందకుంట,నవంబర్08( ప్రజాజ్యోతి):** ఇల్లందకుంట మండలం



సిరిసేడు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వంగ రామకృష్ణ ఆధ్వర్యంలో ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా సిరిసేడు లోని శ్రీ అపర్ణ సోమేశ్వర స్వామి దేవస్థానంలో లో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. బస్టాండ్ కూడలిలో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వంగ రామకృష్ణ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయ ప్రయాణం జడ్పిటిసి స్థాయి నుండి తెలంగాణ రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రి గా ఎదిగిన దమ్మున్న లీడర్ అన్నారు. తెలంగాణ లో లోటు బడ్జెట్ లో ఉన్నపటికీ ప్రజలకు ఇచ్చిన హామీల కోసం కొత్త రేషన్ కార్డులు, సన్నబియ్యం, గృహజ్యోతి, రైతు భరోసా,రైతు రుణమాఫీ, సన్న వడ్లకు బోనస్ ,ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం లాంటి సంక్షేమ పథకాలు అందించడం కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని నిరూపించారు.. రానున్న రోజులలో మహిళలకు 2500 రూపాయల పథకాన్ని అమలు చేస్తారని అన్నారు ఈ కార్యక్రమంలో ఇల్లందకుంట మండల కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు,దేవస్థానం ధర్మకర్తలు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# బిజిగిరి షరీఫ్ దర్గాలో ఘనంగా రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**జమ్మికుంట, నవంబర్08 ( ప్రజాజ్యోతి):** తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం, సకల జనులకు న్యాయం చేకూర్చడమే లక్ష్యంగా కృషి చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా జమ్మికుంట మండలంబిజిగిర్ షరీఫ్ దర్గా లో శనివారం హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకుడు మొహమ్మద్ తౌఫిక్ హుస్సేన్ ఆధ్వర్యంలో దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు.ముస్లిం మైనార్టీ తరపున దర్గాలోని హజ్రత్ సయ్యద్ ఇంకుషావలి రహమతుల్లా అలై,హజ్రత్ సయ్యద్ అజ్మత్ షావలి, హజ్రత్ సయ్యద్ అక్బర్ షావలి, హజ్రత్ సయ్యద్ ముర్తుజాషావలి రహమతుల్లాహ్ అలై సమాధులకు చాదర్లు సమర్పించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించి దేశంలోనే రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుంచాలని, బడుగు బలహీన వర్గాలకు మరిన్ని సేవలు చేయాలని ప్రత్యేక ప్రార్థనలు చేసినారు... ఈ సందర్భంగా తౌఫీక్ హుస్సేన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి గా రేవంత్ రెడ్డి పదవీ బాధ్యతలు చేపట్టినక అనేక చారిత్రాత్మక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినారని అందులో ముఖ్యంగా రైతు రుణమాఫీ,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500కు గ్యాస్, గురుకుల పాఠశాలకు నలుభై శాతం మెస్ చార్జీలు పెంచడం, విద్యావ్యవస్థలో సమూల మార్పు,పదకొండు వందల కోట్లతో అమ్మ ఆదర్శ పాఠశాలలు, టీచర్ల నియామకం, వైద్య విద్య ఉపాధి పై ప్రత్యేక శ్రద్ధ చూపించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజిగిర్ షరీఫ్ మత గురువులు మౌలానా గులామ్ యాసిన్ సాహబ్, ఖాజా పాషా సాహబ్ తో పాటు దర్గా కమిటీ కార్యనిర్వాహణ అధ్యక్షుడు మొహమ్మద్ తౌఫీక్ హుస్సేన్, జమ్మికుంట మైనార్టీ సెల్ నాయకులు మహమ్మద్ అలీ షరీఫ్, అజ్మత్, అబ్బాస్,సర్వర్, గౌస్, సాదిక్,అల్తాఫ్ ఇమ్రాన్ తదితరులు పాల్గున్నారు.

# జూబ్లీహిల్స్ పై పోల్స్ లో టిఆర్ఎస్ నాయకుల ప్రచార సందడి



**ఎల్లారెడ్డిపేట నవంబర్ 8( ప్రజా జ్యోతి):** ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గొల్లపల్లికి చెందిన బిఆర్ఎస్ నాయకులు హైదరాబాద్ లోజూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బిఆర్ఎస్ పార్టీ తరపున ఇంటింటా ప్రచారం చేశారు .కారు గుర్తుకు ఓటేయాలని ఎన్నికల్లో తమ బలపరిచిన అభ్యర్థికి గెలిపించాలని కోరుతూ ప్రతి ఇంటింటా కరపత్రాలు పంచుతూ ఓటు అడిగారు .ప్రచారంలో ఎల్లారెడ్డిపేట మాజీ చెస్ డైరెక్టర్ మల్లారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొండ రమేష్ గౌడ్ ,బండ లింగంపల్లి మాజీ సర్పంచ్ బాలరాజు నర్సాగౌడ్ ,మాజీ ఎల్లారెడ్డిపేట కోఆప్షన్ సభ్యుడు జబ్బర్, బి ఆర్ ఎస్ నాయకుడు పిల్లి కిషన్కొండఆంజనేయులు సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# కలం యోధులకు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఘన సత్కారం

**-సమాజ జాగృతంలో జర్నలిస్టులు కీలకం- అధ్యక్షులు ఇరుకుల్లా రామకృష్ణ**



**వేములవాడ, నవంబర్ 08, (ప్రజాజ్యోతి):** హైదరాబాద్ వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కార్యాలయంలో అధ్యక్షులు ఇరుకుల్లా రామకృష్ణ ఆధ్వర్యంలో "కలం యోధులకు సన్మానమహోత్సవం"శనివారంఘనంగానిర్వహించారు.ఇందుల ో భాగంగా ఆర్య వైశ్య జర్నలిస్టుల సేవలను గుర్తించి ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణా రాష్ట్ర సమాచార శాఖ కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి హాజరయ్యారు. వారి చేతుల మీదుగా సన్మాన సభ పై పేరుపేరునా ప్రతి ఒక్క ఆర్యవైశ్య జర్నలిస్టులకు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు ఇరుకుల్లా రామకృష్ణ శాలువా కప్పి జ్ఞాపికను అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో నిస్వార్థంగా ఎలాంటి స్వలాభం ఆశించకుండా ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న జర్నలిస్టుల సేవలు మరువలేనివి అని అన్నారు. అలాంటి జర్నలిస్టు వృత్తిలో ఉంటున్న ఆర్యవైశ్యులను సన్మానించడం ఆనందాన్నిస్తుందన్నారు. ఈ సందర్భంగా మన వార్త దినపత్రిక నుండి హాజరైన ఆర్యవైశ్య జర్నలిస్టులు మాట్లాడుతూ తమ ఆత్మీయ నాయకత్వంలో జర్నలిజం రంగానికి గౌరవం చేకూర్చిన ఈ కార్యక్రమం నిజంగా ప్రశంసనీయమైనదని అన్నారు. ఆర్య వైశ్యుల గౌరవం కోసం, వృత్తి పరమైన నిబద్ధతను గుర్తించి చేసిన ఈ సన్మానం ప్రతి జర్నలిస్టు హృదయంలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. వాసవి మాత ఆశీస్సులతో, వాసవి సూత్రాలను ఆచరిస్తూ, సమాజ సేవలో ముందంజలో ఉన్న వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సంస్థ ఈ కార్యక్రమం ద్వారా ఆర్య వైశ్యుల చైతన్యానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. అనంతరం వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారు మాట్లాడుతూ ఈ సన్మాన మహోత్సవాన్ని సఫలమయ్యేలా చేయడంలో కృషి చేసిన అందరికీ, ముఖ్యంగా వేదికను అలంకరించిన ప్రముఖులకు, నిర్వాహకులకు, ఆర్యవైశ్య జర్నలిస్టులకు, సభ్యులకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రముఖులు, సభ్యులు, వేములవాడ ఆర్యవైశ్య జర్నలిస్టులుజిల్లా రమేష్, కొల్లూరి శ్రీనివాస్, దెబ్బెటి ప్రవీణ్, తాటిపల్లి నరసింహస్వామి తదితరులు పాల్గొన్నారు.

# చలో ఢిల్లీ విజయవంతం చేయండి

**-ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ ఏదుల ప్రవీణ్**




**సుల్తానాబాద్ నవంబర్ 8 (ప్రజా జ్యోతి):** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు జస్టిస్ గవాయ్ దాడిని నిరసనగా ఈనెల 17న చలో ఢిల్లీ దళిత ఆత్మ గౌరవ ర్యాలీని విజయవంతం చేయాలని సుల్తానాబాద్ మండల కన్వీనర్ ఏదుల ప్రవీణ్ పిలుపునిచ్చారు మండలంలోని దళిత సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని కోరారు.

# ఆర్.ఎం.పి పి.ఎం.పి అధ్యక్షునికి చిరు సన్మానం చేసిన రెడ్డబోయిన గోపి





**గంభరావుపేట్ నవంబర్ 8( ప్రజా జ్యోతి):** భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ సత్యనారాయణ గంభీరావుపేట్ మండలం ఆర్.ఎం.పి పి.ఎం.పి అసోసియేషన్ మండల అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైనందున శనివారం వారి స్వగృహానికి వెళ్లి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపి చిరు సన్మానం చేసినారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కోడె రమేష్ జిల్లా మైనార్టీ మోర్చా అధ్యక్షులు వాజిదు హుస్సేన్ మాజీ మండలాధ్యక్షులు గంట అశోక్ మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్ మండలం ఉపాధ్యక్షులు ఎలేందర్ మోహన్ సీనియర్ నాయకులు పత్తి స్వామి నాగరాజుగౌడ్ డాక్టర్ సత్యనారాయణ సర్వోత్తమ్ దేవేందర్ యాదవ్ వంతడుపుల సుధాకర్ నర్సింలు రాజు నవీన్ దేవేందర్ యాదవ్ పుల్య నాయక్ రాజేష్ రాజు హరీష్ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**మానకొండూర్ నవంబర్ 8 (ప్రజా జ్యోతి):** మానకొండూర్ మండలంలోని గట్టు దుద్దెనపల్లి గ్రామంలో శనివారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కనకం కుమార్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, స్వీట్లు ,పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఆకుల నర్సింగారావు ,జిల్లా కార్యదర్శి కనక రాజేశం , నీరటి మొగిలి , కనకం రాజయ్య , గొండ తిరుపతి , గౌరెకల మహేష్ ,కనకం ఎల్లయ్య , గొండ శ్రీను ,శివరాత్రి కొమురయ్య ,ఎల్కపెల్లి రోహిత్ , గొండ నారాయణ , బూస శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# బీసీ ఎస్సీ ఎస్టీ జాక్ నియోజకవర్గ ఇన్చార్జిగా చందు




**జమ్మికుంట, నవంబర్08( ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో బీసీ ఎస్సీ ఎస్టీ లకు సమన్యాయం జరగడం కోసం బీసీ ఎస్సీ ఎస్టీ జాక్ నియోజకవర్గ ఇన్చార్జిగా జమ్మికుంట మండలం మాచినపల్లి చెందిన వేల్పుల చందు ని నియమిస్తూ శనివారం డాక్టర్ విశారదన్ మహారాజ్ నియమకాపు పత్రం అందజేశారు.. బీసీ రిజర్వేషన్ 42 శాతం సాధించేందుకు హుస్నాబాద్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో డాక్టర్ విశారదన్ మహారాజ్ చందు ని నియమించారు. తెలంగాణ రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్లు సాధించే వరకు ప్రతి ఒక్కరు కష్టపడి తమ మండలాలలో గ్రామాలలో ఏకతాటిపై బీసీలను తీసుకురావాలని పిలుపునిచ్చారు. అనంతరం చందు మాట్లాడుతూ తనపై నమ్మకంతో నియోజకవర్గ ఇన్చార్జిగా నియమించినందుకు ధన్యవాదాలు తెలిపారు.

## ఎల్ ఎల్ బి. ఉత్తీర్ణుడైన పుల్లూరి రమేష్ నుసన్మానించిన

### మాజీ ఎంపీపీ. గోపగోని సారయ్య గౌడ్



**కాల్వ శ్రీరాంపూర్. నవంబర్ 8. (ప్రజా జ్యోతి):** కాల్వ శ్రీరాంపూర్. మండలంలోని. మీర్జంపేట్. గ్రామానికి చెందిన. పుల్లూరి రమేష్. ఎల్.ఎల్.బి చదివి ఉత్తీర్ణుడయ్యాడు. ఆయనను హైదరాబాదులో. మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ .తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ. నాయకులు సోమవారం రోజున. శాలువాలతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు. గా జన వీణ సదయ్య. కాంగ్రెస్ పార్టీ నాయకులు. పుల్లూరి సాగర్. ఎండి కలిముద్దీన్. తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**కోనరావుపేట:నవంబర్.08(ప్రజా జ్యోతి):** కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చేపూరి గంగాధర్ గుప్తా ఆధ్వర్యంలో తెలంగాణ సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా పాలనలో నిరుపేదలకు సమన్యాయం జరుగుతుందని అన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వం గత పదేళ్లలో ఒక్క రేషన్ కార్డును కూడా పంపిణీ చేయలేదని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డును అందిస్తున్నారని పేర్కొన్నారు. పేదలకు సన్న బియ్యం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలతో రాష్ట్రం ప్రగతి పథంలో దూసుకుపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అజీమ్ పాషా, వాల్యా నాయక్, నాయకులు పెంతల శ్రీనివాస్, దర్ర రవి, అవుధూత శ్రీధర్,సదానందం, నాగండ్ల భూమేష్, లవన్ కుమార్,నరేష్, సురేష్, లంబాడి ఐక్య వేదిక రాష్ట్ర నాయకులు భానోతు నరేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## నవీన్ యాదవ్ గెలుపే లక్ష్యం

### కల్వకుంట్ల సుజిత్ రావు

**మెట్ పల్లి, నవంబర్ 8, ప్రజా జ్యోతి:** జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు లక్ష్యంగా ప్రచారం నిర్వహిస్తున్నామని టిపిసిసి డెలిగేట్ మెంబర్ కల్వకుంట్ల సుజిత్ రావు అన్నారు. శనివారం హిమంగూడలో మంత్రి శ్రీధర్ బాబు, మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ రామగుండం ఎమ్మెల్యే తో కలిసి తన అనుచరులతో ప్రచారం నిర్వహించారు.ఇందులో భాగంగా ముస్లిం మత పెద్ద ను కలిసి ఓట్లు అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనారిటీల సంక్షేమానికి పాటుపడుతుందని.నవీన్ యాదవ్ ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ నాయకులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది...నిర్లక్ష్యపు వైఖరి







**గంగాధర నవంబర్ 08(ప్రజా జ్యోతి):** గంగాధర మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య సిబ్బంది నిర్లక్ష్యపు వైఖరి పై ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఆరోగ్య సిబ్బంది ఆసుపత్రి కి వచ్చే రోగులకు సరైన సేవలు అందించకుండా, ఫోన్లు మాట్లాడుతూ, సిబ్బందికి తెలిసిన వారు వస్తే వారితో మాట్లాడుతూ కాలక్షేపం చేస్తున్నారని పలువురువాపోతున్నారు. ఆసుపత్రిలో రోగుల పట్ల నిర్లక్ష్యపు వైఖరి చూపుతున్నారని పలువురు వాపోతున్నారు. ఎమర్జెన్సీ తో ఆసుపత్రికి వచ్చిన వారు కొంచమైనా పట్టించుకోరా అని అడిగితే...ఆగండి అని నిర్లక్ష్యపు వైఖరి పై రోగుల ఆందోళన చెందుతున్నారు.

# కోరుట్ల పబ్లిక్ స్కూల్ ఆధ్వర్యంలో పేరెంట్స్ అవగాహన సదస్సు



**కోరుట్ల నవంబర్ 08 ప్రజాజ్యోతి:** కోరుట్ల పట్టణంలోని కోరుట్ల పబ్లిక్ స్కూల్ (కెపిఎస్) ఆధ్వర్యంలో శనివారం స్థానిక కటుకం సంఘయ్య ఫంక్షన్ హాల్ లో పేరెంట్ ఒరియంటేషన్ సెషన్ ప్రముఖ సైకాలజిస్ట్ అద్దిగ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 200 మందికి పైగా తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సెషన్‌లో తల్లిదండ్రులు తమ పిల్లల విద్యా, సమగ్ర అభివృద్ధిలో పోషించాల్సిన కీలక పాత్ర గురించి చర్చించబడింది. సైకాలజిస్ట్ శ్రీనివాస్ “పేరెంట్ ప్రెజెన్స్ ఈజ్ మోర్ ఇంపార్టెంట్ దెన్ ప్రెజెంట్స్ (తల్లిదండ్రుల సమక్షం బహుమతులకంటే ముఖ్యమైనది) అనే అంశాన్ని క్షుణ్ణంగా పేరెంట్స్ కు వివరించారు. సెషన్‌లో పిల్లల స్క్రీన్ టైమ్ తగ్గించడం, తల్లిదండ్రులు, పిల్లల మధ్య అనుబంధాన్ని పెంపొందించడం, పిల్లలను సరైన దిశలో మలచడం వంటి ముఖ్యమైన విషయాలపై చర్చించబడింది. తల్లిదండ్రులు సానుకూలంగా స్పందించి ఈ కార్యక్రమంపై తమ అభిప్రాయాలను తెలియజేశారు. కెపిఎస్ కరస్పాండెంట్ గుజ్జేటి వెంకటేశ్ మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తు రూపుదిద్దడంలో తల్లిదండ్రుల భాగస్వామ్యం ఎంత ముఖ్యమో వివరించడానికి ఇలాంటి కార్యక్రమాలు తోడుపడతాయని వివరించారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా అకాడెమిక్స్ తో పాటు అల్ రౌండ్ డెవలప్మెంట్ కు తోడ్పడేలా ముందు ముందు కూడా ఈలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేశారు.

# ఈనెల 29,30 తేదీలలో వేములవాడ జాతీయ సభలను జయప్రదం చేయండి




**కోరుట్ల నవంబర్ 08 ప్రజాజ్యోతి:** దేశ వ్యాప్తంగా బీడి పరిశ్రమలలో పనిచేసే బీడీ కార్మికులు, టేకదారులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కొరకు వేములవాడ పట్టణంలో ఈనెల 29,న జరిగే భారీ ప్రదర్శన బహిరంగ సభను జయప్రదం చేయాలని బీడీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుతారి రాములు కార్మిక శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం రోజున జగిత్యాల జిల్లా కోరుట్ల డివిజన్ కేంద్రంలోని సి.ప్రభాకర్ భవన్ లో బీడీ కార్మిక సంఘం జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర నేత సుతారి రాములు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీడీ కార్మికుల సమస్యల పరిష్కరించడం లేదన్నారు. ప్రధానంగా 14 రాష్ట్రాలలో ఈ బీడీ పరిశ్రమ నెలకొని ఉందని, దాదాపు బీడీ పరిశ్రమ ఆనుకొని తంబాకు పండించే రైతులు, తునికాకు తెంపే కూలీలు, ఎగుమతి దిగుమతి చేసే హామలీలు, బీడి చుట్టే ఉపాధి పొందే బీడీ కార్మికులు దేశవ్యాప్తంగా 70 లక్షల మంది ఆధారపడి ఉన్నారన్నారు. ఈ బీడీ కార్మికులకు రాష్ట్రాల వారిగా వేతనాలు ఎక్కువ తక్కువ తేడాలు ఉన్నాయని కాబట్టి దేశవ్యాప్తంగా ఒకే వేతనం 300 రూపాయలు నిర్ణయించాలన్నారు. బీడీ పరిశ్రమలో కాంట్రాక్టు పద్ధతి రద్దు చేసి జాతి కంపెనీలు నడవాలి అన్నారు అలాగే గ్రాట్యూటీ కార్మికులకు చెల్లించవలసిన బీడీ కార్మికులకు నెలకు 26 రోజుల పని కల్పించి మంచి తునికాకు సరఫరా చేయాలని బీడీ కార్మిక సంక్షేమ మండలి ద్వారా సంక్షేమ పథకాలు యధావిధిగా అమలు జరపాలని కోరారు. ఈపీఎఫ్ఓ సంస్థ ద్వారా పిఎఫ్ పొందిన బీడీ కార్మికులకు పదవి విరమణ తర్వాత (ఏపీఎఫ్వో) కేంద్ర ఉద్యోగ భవిష్య నిధి ద్వారా కనీస పెన్షన్ 1000 రూపాయలు నుండి 5000 వరకు పెంచాలన్నారు. ప్రతి నెల వారిగా పొందే కూలీ డబ్బులు బ్యాంకు ఖాతా ద్వారా కాక గతంలో బీడీ కంపెనీ నుండి కార్మికులకు చేతికి అందే విధంగా పంపిణీ చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు బీడీ కార్మికులకు ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం 2014లోని కట్ ఆఫ్ తేదీన ఎత్తివేసి ఇలాంటి ఆంక్ష లేకుండా 2016 రూపాయలు జీవన భృతిని 4000 రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా బీడీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు చర్చించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు రూపొందించుటకు తెలంగాణ రాష్ట్రం కు 14 రాష్ట్రాల నుండి ప్రతినిధులు ఈనెల 29 న రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడకు ఆల్ ఇండియా బీడీ వర్కర్స్ ఫెడరేషన్ జాతీయ సభలకు వస్తున్నారని అన్నారు. తర్వాత ఈ సభల కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో బీడి కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు ఎండి మౌలానా, జిల్లా అధ్యక్షురాలు కొక్కుల శాంత, జిల్లా ఉపాధ్యక్షులు, సహాయ కార్యదర్శి ఎన్నం రాదా, మునుగూరు హనుమంతు, వెన్న మహేష్, కిరణ్, శ్రీగాద దేవదాస్, కోశాధికారి ఎండి ముక్రం, నాయకులు ఎండి అలీ, అందే వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి అమ్ముతున్న వ్యక్తి అరెస్ట్

**కోరుట్ల రూరల్ ,నవంబర్ 8, ప్రజా జ్యోతి ..**
కోరుట్ల మండలం ఐలాపూర్ గ్రామం నుండి కోరుట్ల పట్టణానికి గంజాయి అమ్ముటకు వస్తున్న విశాల్ అనే వ్యక్తి ని కోరుట్ల పోలీసులు అరెస్టు చేశారు,నమ్మదగిన సమాచారం మేరకు ఎస్సై చిరంజీవి , తన సిబ్బందితో కోరుట్లలోని ఐలాపూర్ రోడ్ లో వాహన తనిఖీలు నిర్వహించుచుండగా,ఐలాపూర్ గ్రామానికి చెందిన నల్ల విశాల్ అనే వ్యక్తి స్కూటీపై కోరుట్ల పట్టణానికి వెళుతుండగా, అట్టి వ్యక్తిని ఆపి అతని వాహనాన్ని తనిఖీ చేయగా, అందులో 100 గ్రాముల గంజాయి దొరికింది. అట్టి వ్యక్తి ని అదుపులోకి తీసుకొని దొరికిన 100 గ్రాముల గంజాయిని, అతని స్కూటీని సీజ్ చేశారు,. నల్ల విశాల్ , అతనికి గంజాయి అమ్మిన పరారీలో ఉన్న మరో వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాము అని కోరుట్ల ఎస్సై చిరంజీవి తెలిపారు.

# కోరుట్ల సెల్ పాయింట్ అసోసియేషన్ కార్యవర్గం ఏకగ్రీవం



**కోరుట్ల నవంబర్ 08 ప్రజాజ్యోతి:**కోరుట్ల సెల్ పాయింట్ అసోసియేషన్ ఎన్నికలు శనివారం ఏకగ్రీవంగా జరిగాయి. కోరుట్ల సెల్ పాయింట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా అడ్డగట్ల సురేష్, ఉపాధ్యక్షునిగా అబ్రా హుస్సేన్, ప్రధాన కార్యదర్శిగా గుండా రమేష్, కోశాధికారిగా గాజుల మధు, సహాయ కార్యదర్శిగా అఫ్జల్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి అసోసియేషన్ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

# నేడువిద్యుత్ సరఫరా నిలిపివేత

**జగిత్యాల టౌన్, నవంబర్ 08, ప్రజాజ్యోతి:**
జగిత్యాల పట్టణంలో 2025 నవంబర్ 09 ఆదివారం రోజున ఉదయం 08:30 గంటల నుండి ఉదయం 11:00 గంటల వరకు ఎల్ టి లైన్ కి దగ్గర గా వున్నా కొమ్మలు తొలగించుట కోరకు జగిత్యాల పట్టణం లో గల జగిత్యాల టౌన్ 1 సెక్షన్ పరిధిలోని నూర్ మజీద్ ఎదురుగా, యావర్ రోడ్డు, మార్కెట్ బ్యాక్ సైడ్ ఏరియా, శ్రీరాం నగర్ ఏరియా లలో విద్యుత్ సరఫరా నిలిపి వేయబడును అని కె.గంగారం డివిజనల్ ఇంజనీర్‌విద్యుత్‌శాఖజగిత్యాల వారు తెలిపారు. కావున వినియోగదారులు సహకరించగలరు కోరారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**మేడిపల్లి ,నవంబర్ 8, ( ప్రజా జ్యోతి)**:మండలం లోని కొండాపూర్ గ్రామానికి చెందిన అను మల్ల గంగాధర్ అనే వ్యక్తి రోడ్ ప్రమాదంలో మృతి చెందాడు.భీమారం నుండి కొండాపూర్ వైపు వస్తున్న ఆటోను ,ఎదురుగా వస్తున్న రంగు శ్రీనివాస్ అనే వ్యక్తి తన ట్రాక్టర్ ను అతివేగంగా,అజాగ్రత్తగా,నిర్లక్ష్యంగా నడిపి ఆటోకి ముందు భాగంలో డి కొట్టగా ఇవ్వగా, ఆటో డ్రైవర్ అనుమల్ల గంగాధర్ కు తీవ్ర గాయాలు కాగా, కరీంనగర్ లోని ప్రతిమ హాస్పిటల్ చేర్పించగా చికిత్స పొందుతూ నిన్న రాత్రి మరణించడం జరిగింది అని మృతుని భార్య మమత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు శ్రీధర్ రెడ్డి తెలిపారు.

# పోయిన సెల్ ఫోన్ అందించిన ఏఎస్ఐ

**తక్షణమే స్పందించిన మేడిపల్లి ఏఎస్ఐ శంకరయ్య**



**మేడిపల్లి, నవంబర్ 8 (ప్రజా జ్యోతి)**:మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ యువతి పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను పోలీసులు అరగంటలోపే గుర్తించి ఆమెకు తిరిగి అప్పగించడం జరిగింది. పోలీసులు చూపిన ఈ తక్షణ స్పందన పై సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.వివరాల్లోకి వెళ్తే వేములవాడ పట్టణానికి చెందిన మీనా అనే యువతి మేడిపల్లి సోషల్ వెల్ఫేర్ హాస్టల్‌కు వస్తుండగా, మార్గమధ్యంలో తన సెల్‌ఫోన్‌ను పోగొట్టుకుంది. వెంటనే ఆమె మేడిపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించి, ఏఎస్ఐ శంకరయ్య గ ఫిర్యాదు చేసింది.యువతి ఆందోళనను గమనించిన ఏఎస్ఐ శంకరయ్య ఏ మాత్రం ఆలస్యం చేయకుండా, వెంటనే రంగంలోకి దిగారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని, స్థానిక సమాచారాన్ని ఉపయోగించి వేగంగా గాలింపు చర్యలు చేపట్టారు. కేవలం కొద్దిసేపట్లోనే మీనా పోగొట్టుకున్న ఫోన్‌ను గుర్తించి, సురక్షితంగా స్వాధీనం చేసుకున్నారు.పోగొట్టుకున్న ఫోన్‌ను ఏఎస్ఐ శంకరయ్య చేతుల మీదుగా తిరిగి అందుకున్న మీనా, మేడిపల్లి పోలీసులకు, ముఖ్యంగా ఏఎస్ఐ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

# కొడిమ్యాలలో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు




**కొడిమ్యాల,నవంబర్ 08,(ప్రజాజ్యోతి):**
సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు కొడిమ్యాల మండల కేంద్రంలో శనివారం ఘనంగా నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిలువేరి నారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడుగాజులఅజయ్,ఏయంసిడైరెక్టర్‌బర్లలింగయ్య,నాయకులు గోగూరి మహిపాల్ రెడ్డి,తాళ్లపెల్లి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**- కేక్ కట్ చేసి సంబరాలు**

**- కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు**



**కోరుట్ల నవంబర్ 08 ప్రజాజ్యోతి:**
కోరుట్ల పట్టణ జువ్వాడి కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్లో శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఇట్టి జన్మదిన వేడుకల్లో నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు పాల్గొనగా వారితో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల ఆశలు ఆకాంక్షలకు ప్రత్యేకంగా నిలుస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేయడం స్వీట్ పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రజా సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పారదర్శక పాలన అందిస్తున్నారని అభివృద్ధి సంక్షేమం నిబద్ధత పట్ల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్తశుద్ధితో ముందుకు సాగుతున్నారని అందులో భాగంగానే గత పది సంవత్సరాలుగా ఎదురుచూసిన నూతన రేషన్ కార్డుల ప్రక్రియ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు పంపిణీ చేయడమే కాకుండా రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యాన్ని పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అర్హులైన ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లను అందజేస్తామని అందులో భాగంగానే ఇప్పటివరకు కోరుట్ల నియోజకవర్గానికి సుమారు 3500 ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు అందజేయడం జరిగిందన్నారు. కావున ప్రొసీడింగ్ పత్రాలు తీసుకున్న ప్రతి ఒక్కరు కూడా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరగా చేపట్టుకోవాలని సూచించారు. ప్రజల ఆశీర్వాదాలు ఎల్లప్పుడు మీ వెంట ఉండాలని ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ప్రజాసేవలో నిండు నూరేళ్లు కొనసాగాలని మనసారా కోరుకుంటున్నట్లు జువ్వాడి కృష్ణారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తో పాటు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెట్టి లింగం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏంబేరి సత్యనారాయణ, మ్యాకల నర్సయ్య, చిట్యాల్లి రంజిత్ గుప్తా, పుప్పాల ప్రభాకర్, ఎతిరాజం నర్సయ్య, గోడికె రాములు, తేడ్డు విజయ్, చిట్యాల లక్ష్మీనారాయణ, నవీన్, ఆయుబ్ ,నవీన్, నవీద్, సంఘ లింగం, సరికల్ల నరేష్, పుల్లూరు వెంకటేష్ గౌడ్, రాజోజి భూమయ్య, గడ్డం వెంకటేష్ గౌడ్, పోతగంటి శంకర్ గౌడ్, హరీష్ ,రాంచందర్ రావు, చిలువేరి విజయ్, నేమూరి భూమయ్య ,పెండం సురేష్, మ్యాదరి లక్ష్మణ్, దువ్వాక అరుణ్, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వ్యాక్సిన్‌తో గర్భాశయ క్యాన్సర్‌కు చెక్ సర్వైకల్ క్యాన్సర్ నివారణకు ప్రతి ఒక్కరూ వ్యాక్సిన్ తీసుకోవాలి

**-ఐఎంఎ ప్రధాన కార్యదర్శి డా ఆకుతోట శ్రీనివాస రెడ్డి**



**జగిత్యాల ప్రతినిధి,నవంబర్8,ప్రజాజ్యోతి..**
సర్వైకల్ క్యాన్సర్ నివారణను వ్యాక్సిన్ తో చెక్ పెట్టవచ్చుని, వ్యాక్సిన్ ప్రతి ఒక్కరికి చేరే విధంగా కృషి చేద్దామని జగిత్యాల గైనకాలజి అసోసియేషన్ కార్యదర్శి డాక్టర్ గూడూరి శ్రీలత పిలుపునిచ్చారు.స్థానిక ఐఎంఏ హాల్ లో ఐఎంఏ జగిత్యాల శాఖ మరియు జగిత్యాల గైనకాలజీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సినేషన్ డ్రైవ్ ప్రారంభించారు. ఈసందర్భంగా డాక్టర్ గూడూరి శ్రీలత మాట్లాడుతూ హెచ్ పి వి వ్యాక్సిన్ ద్వారా ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని ప్రతి మహిళ ఈ వ్యాక్సిన్ తీసుకోవడం ద్వారా క్యాన్సర్ నివారణకు తోడ్పడుతుందని పేర్కొన్నారు.ఐఎంఎ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆకుతోట శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ దేశంలో క్యాన్సర్ మరణాలు రోజురోజుకు పెరుగుతున్న సందర్భంలో సర్వైకల్ క్యాన్సర్ నివారణకు ప్రతి ఒక్కరూ వ్యాక్సిన్ తీసుకోవాలని, దాని ద్వారా క్యాన్సర్ నివారణ సాధ్యపడుతుందని పేర్కొన్నారు. 9 సంవత్సరాలు నిండిన నుండి 45 సంవత్సరాలు వచ్చేవరకు ప్రతి మహిళ ఈ వ్యాక్సిన్ తీసుకోవచ్చునని తెలిపారు.జగిత్యాల పట్టణ ప్రజల చైతన్యంతో 45 మంది బాలికలు ,మహిళలు వ్యాక్సినేషన్ చేసుకోవడం జరిగింది అన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ స్వరూప మరియు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

## పత్తి,వరి పంటలకు ఎకరానికి 25వేలు



**జమ్మికుంట, నవంబర్08 ( ప్రజాజ్యోతి ):** మొంతా తుఫాన్ కారణంగా అకాల వర్షాల కు పంటలు నష్టపోయిన రైతులకు హుజురాబాద్ నియోజకవర్గం తో పాటు అనేక జిల్లాలోని రైతులకు నష్టపరిహారం చెల్లించాలని ఆలయ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ గుణసాగర్ డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి రైతుల ను ఆదుకోవాలని అన్నారు. పత్తి వరి పంటలు నష్టం పోయినా రైతులకు ఎకరాకు 25000 రూపాయలు తక్షణమే ప్రకటించి రైతులందరిని ఆదుకోవాలని పేర్కొన్నారు. మార్కెట్ యార్డులో,రోడ్లపక్కన ఆరుబెడుతున్న, తడిసిన ధాన్యాన్ని ఎలాంటి నిబంధనలు లేకుండా ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

# ఉప్పర మల్యాల గ్రామంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి జన్మ దిన వేడుకలు

**గంగాధర నవంబర్ 08(ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం గంగాధర మండలం ఉప్పరమల్యాల గ్రామంలో గ్రామ కూడలి వద్ద గ్రామ పెద్దల సమక్షంలో రాత్రి ప్రజలు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి, ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఉదయం నుంచే గ్రామంలోని పలు ఆలయాల్లో రేవంత్ రెడ్డి పేరిట పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# వరద ముంపులో సేవలు అందించిన పారిశుద్ధ్య సిబ్బందికి ప్రోత్సాహకాలు

- నగర మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ చాహత్ బాజ్ పాయ్
- పారిశుద్ధ్య సిబ్బంది, డ్రైవర్ లకు రూ.1000 అందజేయాలని నిర్ణయం
- పారిశుధ్య సిబ్బంది రెండు సార్లు హాజరు నమోదు చేసేలా చర్యలు
- హార్టికల్చర్, నీటి సరఫరా సిబ్బంది, పారిశుద్ధ్య సిబ్బందికి జీ.ఓ నెం.16 ప్రకారం వేతనాలు



**వరంగల్ సిటీ, నవంబర్ 08(ప్రజాజ్యోతి):** ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో వరద ముంపులో విస్తృతమైన సేవలందించిన పారిశుద్ధ్య సిబ్బందికి ప్రోత్సాహకాలు అందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు పారిశుద్ధ్య సిబ్బంది, డ్రైవర్ లకు వెయ్యి రూపాయల చొప్పున ప్రోత్సాహకాలు అందజేయనున్నట్లు నగర మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ లు శనివారం సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ కమిషనర్ తాను ఇందుకోసం చర్యలు చేపట్టి సిబ్బందికి ప్రోత్సాహకం అందేలా చూస్తామని, ఇదే క్రమంలో కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఉద్దేశంతో హార్టికల్చర్, నీటి సరఫరాలో పనిచేసే సిబ్బంది కలెక్టర్ గెజిట్ నోటిఫికేషన్ ప్రకారంగా (జీఓ నెం.16 ప్రకారం) మలేరియా విభాగ సిబ్బందికి పెంచిన విధంగా పెండింగ్ అప్రూవల్ చేసి చెల్లించడం జరుగుతుందని, జవాన్ లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడమే కాకుండా వారికి కూడా స్కిల్డ్ లేబర్ కింద కౌన్సిల్ ద్వారా అప్రూవల్ తీసుకుని జీఓ నెం.16 ప్రకారం వేతనాలు చెల్లించడం జరుగుతుందని అన్నారు. బల్దియాకు చెందిన భారీ (హెవీ వెహికిల్స్) వాహనాలు నడిపే సిబ్బంది వేతనాల పెంపు కోసం గతంలోనే ప్రతిపాదించిన ఫైల్ కు కౌన్సిల్ ఆమోదం తెలుపడం జరిగిందని, ఈ క్రమంలో వారికి కూడా వేతనాలు పెంచడం జరుగుతుందని, కార్మికులకు సంబంధించిన సమస్యలను తీరుస్తామని, 61 సం.లు పైబడి అనారోగ్యానికి గురైన సిబ్బంది కి మెడికల్ గ్రౌండ్స్ లో భాగంగా వారి స్వీయ ఆమోదం మేరకు వారి కుటుంబీకులను విధుల్లోకి తీసుకోవడం జరుగుతుందని, ఇందుకోసం తేదీని త్వరలో ప్రకటిస్తామని, సంవత్సరంలో మూడు కాలాలకు అనుగుణంగా వర్షాకాలంలో సిబ్బందికి రెయిన్ కోట్ లు అందించడం, చలికాలంలో స్వెట్టర్ లు (చలి కోట్లు), దుప్పట్లు, వేసవి కాలంలో టోపీలు అందిస్తున్నామని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బంది రక్షణ కోసం వ్యక్తిగత రక్షణ పరికరాలు (పిపిఈ కిట్లు) క్రమం తప్పకుండా అందజేస్తున్నామని, చలికాలం మొదలైనందున త్వరలో స్వెటర్లు అందజేస్తామని, ఇందుకోసం అధికారులు సమగ్ర సమాచారంతో ఫైల్స్ ను తయారు చేసి వెంటనే ఆమోదం కోసం పంపాలని ఆదేశించామని తెలిపారు. ఇవే కాకుండా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరించాలనే సంకల్పంతో గతంలో మాదిరిగా రెండు (షిఫ్టు) పూటలు (ఉదయం, మధ్యాహ్నం) మాత్రమే బయోమెట్రిక్ అటెండెన్స్ వేసే విధంగా చర్యలు తీసుకోనున్నట్లు, విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు మృతి చెందిన కార్మికులకు కార్పొరేషన్ తరఫున చేయూత అందిస్తున్నామని, అంతేకాకుండా ప్రభుత్వం తరపు నుండి కూడ నష్టపరిహారం అందేలా చూస్తామని, ఇందుకోసం ప్రభుత్వానికి లేఖ రాశామని అన్నారు. పారిశుద్ధ్య సిబ్బంది ఆరోగ్య పరిరక్షణకు కార్పొరేట్ ఆసుపత్రులతో సమన్వయం చేసుకుంటూ అన్ని రకాల పరీక్షలు నిర్వహించడంతో పాటు మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రుల సహకారంతో పారిశుద్ధ్య సిబ్బందికి సంపూర్ణ వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని ఈ సందర్భంగా మేయర్ తెలిపారు.

# చిన్నారి దీక్షితను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

**నల్లబెల్లి / నవంబర్ 8( ప్రజా జ్యోతి ):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం గొల్లపల్లె గ్రామంలో నూతన వస్త్రలంకరణ కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. గ్రామానికి చెందిన కద్దూరి రాజు%-%గీత దంపతుల కుమార్తె దీక్షిత నూతన వస్త్రలంకరణ ఫంక్షన్‌లో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. చిన్నారిని ఆశీర్వదించిన ఆయన, దీక్షితకు విజ్ఞానవంతమైన



భవిష్యత్తు కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పెండెం రామానంద్. మండల పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతిరెడ్డి. వర్కింగ్ ప్రెసిడెంట్ ఇస్తారు శేఖర్ గౌడ్. గ్రామ పార్టీ అధ్యక్షులు. మాజీ సర్పంచులు. గ్రామ పెద్దలు, బంధువులు, స్నేహితులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎల్ కె అద్వాని జన్మదిన వేడుకలు




**జమ్మికుంట, నవంబర్08 ( ప్రజాజ్యోతి ):** భారత మాజీ ఉప ప్రధాని లాల్ కృష్ణ అద్వాని జన్మదిన వేడుకలను జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తా వద్ద శనివారం బిజెపి పట్టణశాఖ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు,పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు,మాజీ అధ్యక్షుడు జీడి మల్లేష్ మాట్లాడుతూ లాల్ కృష్ణ అద్వాని భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ రూపకర్తల్లో ఒకరిని,బిజెపి ఆవిర్భవించిన తర్వాత జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో దేశవ్యాప్తంగా బిజెపి 2 పార్లమెంటు స్థానాలు గెలవడం జరిగిందని అన్నారు. దేశంలోని అనేక రాజకీయ పార్టీలు బిజెపికి ఈ దేశంలో స్థానం లేదని వ్యంగ్యంగా మాట్లాడినప్పటికీ మొక్కవోని ఆత్మవిశ్వాసంతో బిజెపి పార్టీ బలోపేతం కోసం అటల్ బిహారీ వాజ్ పాయ్ తో కలిసి అద్వాని అనేక కార్యక్రమాలు చేశారని బీజేపీ నాయకులు గుర్తు చేశారు. ముఖ్యంగా రామ మందిరం నిర్మాణం కోసం దేశవ్యాప్తంగా లాల్ కృష్ణ అద్వాని చేపట్టిన రథయాత్ర భారతీయ జనతా పార్టీ దేశంలో ఎదుగుదలకు ఎంతో దోహదపడిందని, దేశ రాజకీయాల్లో ఒక చెరగని ముద్ర వేసుకుందని వారు కొనియాడారు. అటల్ బిహారీ వాజ్ పాయ్ నాయకత్వంలో ఏర్పడిన ప్రభుత్వంలో ఉప ప్రధానిగా, హోంశాఖ మంత్రిగా అద్వాని కీలక బాధ్యతల్లో పనిచేసి దేశానికి ఎనలేని కీర్తి తెచ్చే విధంగా పనిచేశారని, వాజ్ పాయ్, అద్వాని గార్ల ముందు చూపుతో ప్రోక్రాన్ లో విజయవంతంగా అను పరీక్షలు నిర్వహించి భారతదేశ శక్తి, సామర్థ్యాలను ప్రపంచానికి తెలియజేశారని కొనియాడారు. రాబోయే రోజుల్లో ఆధ్వాని ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, పల్లపు రవి, కొమ్ము అశోక్, కైలాసకోటి గణేష్, బచ్చు శివకుమార్, ఇటుకాల స్వరూప తూడి రవిచందర్ రెడ్డి, రావుల శ్రీనివాస్, గండికోట సమ్మయ్య, మోడం రాజు, ఠాగూర్ రాకేష్ గర్రెపల్లి నిరుపా రాణి, బూరుగుపల్లి రామ్, శనిరపు రవి, కొండ్లె నాగేష్, పొనగంటి రవికుమార్, యాంసాని సమ్మయ్య, వీణవంక శివ దేవులపల్లి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# శివాలయంలో రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**జమ్మికుంట, నవంబర్08 ( ప్రజాజ్యోతి ):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను జమ్మికుంట పట్టణంలోని బొమ్మల గుడి శివాలయం లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పొనగంటి మల్లయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో చేయనటువంటి అభివృద్ధి రెండు సంవత్సరాలలో చేస్తూ ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా ప్రజా పాలన ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వల్లే సాధ్యమైందని అన్నారు. అనంతరం భక్తులకు మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు భారీగా పాల్గొన్నారు.